ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ

నెం.ఈ2-437(1)/2018 -జడ్ డబ్ల్యూ.యస్

వర్క్స్ మేనేజరువారి కార్యాలయము

నెల్లూరు తేదీ 30.05.2018.

# టెండరు ప్రకటన

ఇందుమూలముగా ప్రకటించునది యేమనగా నెల్లూరు జోన్ పరిధిలోని ఆర్టీసి జోనల్ వర్క్ షాపు, పడుగుపాడు నందు ఈ క్రింద తెలియపరచిన పనులు " మినిమమ్ వేజ్ " రేటు ప్రకారం చేయుటకు గాను కాంట్రాక్ట్ పద్దతిన ఇచ్చుటకు నిర్ణయించడమైనది. కావున ఆసక్తి కలిగిన కాంట్రాక్టర్ల నుండి సీల్డు టెండర్లు ఆహ్వానించడమైనది.

## చేయవలసినపనులు:

జోనల్ వర్క్ షాపు, జోనల్ స్టోర్స్, టైరు రీట్రేడింగ్ షాపు, బస్సు బాడీ సెక్షన్ల యొక్క ఆవరణములు మరియు వాటికి సంబందించిన అన్నీ ఆఫీసులు అందులోగల టాయిలెట్లు శుభ్రపరచుట మరియు డ్రైనేజ్ వ్యవస్థ పనులను సక్రమముగా చేయుట. వర్క్స్ మేనేజర్ వారి కార్యాలయమునకు మరియు కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్ కార్యాలయమునకు అటెండర్లను సప్లైచేయుట మొదలుగునవి.

పైన చెప్పిన పనులు చేయుటకు కనీస అక్షరాస్యత గల **పద్నాలుగు (14)** మంది వర్కర్స్ చేత ప్రతి రోజు తప్పనిసరిగా పని చేయించవలెను. వర్కర్స్ పని చేయునప్పుడు విధిగా కాంట్రాక్టర్ దగ్గర వుండి పని చేయించవలెను.

పై పనులు చేయుటకు మినిమమ్ వేజ్ చట్టము ప్రకారము ఎంత రెమ్యూనరేషన్ కావలెనో తెలియపరస్తూ టెండర్ వేయవలెను.

టెండరు ఫారం ధర ఒక్కంటికి రూ.236/-లు ( రూ.200 +18% జి ఎస్ టి టాక్స్ ) ( అక్షరములా రెండు వందల ముప్పై ఆరు రూపాయలు) మాత్రమే చెల్లించి టెండరు ఫారములను వర్క్స్ మేనేజరు వారి కార్యాలయము నుండి అన్నీ పని దినములలో **06.06.2018 నుండి 14.06.2018** వరకు ఉ. 10.30 గం.ల నుండి సాయంత్రం 17.00 గం.ల. లోపుగా పొందవచ్చును. చివరిరోజు అనగా **15.06.2018** ఉదయము 10.30 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గం.ల. వరకు మాత్రమే టెండరు ఫారములు అమ్మబడును.

Contd... 2

# నిబంధనలు

1. ధరావత్తు సొమ్ము రూ. 85,495/-లు ( అక్షరములా ఎనభై ఐదు వేల నాలుగు వందల తొంభై రూపాయలు ) డి. డి. ని **డిప్యూటీ చీఫ్ అక్కౌంట్స్ ఆఫీసర్, ఏ. పి. యెస్. ఆర్. టి. సి., నెల్లూరు** వారి పేరున తీసి పూర్తి చేసిన టెండరు ఫారంతో కలిపి తే. 15.06.2018 ది ఉదయము **10.30 గంటల నుండి మద్యాహ్నం 2.00 గంటల లోపు** వర్క్స్ మేనేజర్ కార్యాలయమునందు ఉంచిన టెండరు బాక్స్ నందు వేయవలెను. అదే రోజు సాయంత్రం **4.00 గంటలకు** టెండరు దరఖాస్తు దారులు లేక వారి ప్రతినిధుల సమక్షములో సీల్డు టెండర్లు తెరువబడును.
2. ఈ కాంట్రాక్ట్ లైసెన్సు ను ముందుగా **రెండు సంవత్సరములకు** ఇవ్వబడును. పని తీరును బట్టి కాంట్రాక్ట్ వ్యవధిని పెంచుటకు/తగ్గించుటకు లేక రద్దు పరచుటకు సంస్థ సర్వ హక్కులు కలిగి యుండును.
3. నిర్ణీత సమయములో గాని, సరిగా పూరించని మరియు డి. డి. జతపరచని టెండరు ఫారములు తిరస్కరించబడును..
4. చేయవలసిన పనులు సక్రమముగా చేయని యెడల కాంట్రాక్టర్ కు ఇచ్చు రెమ్యూనరేషన్ లో తడవకి రూ. 100/-ల నుండి రూ.500/-ల వరకు పెనాల్టీ విధించబడును.
5. నెలకు ఇచ్చు రెమ్యూనరేషన్ మొత్తము నుండి నిబంధనల ప్రకారం ఆదాయపు పన్ను మినహాయించి ఇవ్వబడును.
6. కాంట్రాక్టర్ తన పని వారినందరిని ప్రావిడెంట్ ఫండ్ సభ్యులుగా చేర్పించవలెను. ఇందుకుగాను నెలకు ఇచ్చు జీతభత్యములనుండి సభ్యుల వాటా 12% కాంట్రాక్టర్ వాటా 12% వెరసి మొత్తము 24% రికవరీ చేసి పి. యఫ్. ఖాతాకు జమ చేయబడును.
7. పి.యఫ్./ఇ.యెస్.ఐ. /ఇ.డి. యెల్.ఐ.యెఫ్. మరియు కనీస వేతనము మొదలగు నిభందనలు ఏమైనా మార్పులు జరిగినచో అవి వర్తించును.
8. కాంట్రాక్ట్ పొందువారు **ఒక నెల రెమ్యూనరేషన్** సెక్యూరిటి డిపాజిట్ గా కట్టవలెను. కాంట్రాక్ట్ కాలము ముగిసిన తరువాత సదరు మొత్తము చెల్లించబడును ఇందుకు వడ్డీ చెల్లించ బడదు. కాంట్రాక్ట్ సమయములో కాంట్రాక్టర్ పని విధానము సంతృప్తికరముగా లేనిచో సెక్యూరిటి డిపాజిట్ చెల్లించబడదు మరియు కాంట్రాక్ట్ రద్దు చేయబడును.
9. కాంట్రాక్ట్ పొందువారు నిర్ణీత లైసెన్సు (ఫారం-6) తీసుకొని అగ్రిమెంట్ చేయుటకు ముందుగా సమర్పించవలెను.

10. పి.యఫ్. కోడ్ కలిగి యున్నచో రూ10163/- లేని యెడల రూ.10178/-(ఒక్కొక్కరికి) చొప్పున కనీస వేతనముల కంటే తక్కువ కోట్ చేసిన యెడల టెండరు తిరస్కరించబడును. వివరములు ఈ క్రింద తెలియజేయడమైనది.

| వ.సంఖ్య | వివరములు | పి.యఫ్.,కోడ్.ఉన్నవారికి | | పి.యఫ్.,కోడ్ లేనివారికి | |
|---|---|---|---|---|---|
| 1 | కనీస వేతనం | | రూ.8055.00 | | రూ.8055.00 |
| 2 | పి.యఫ్.మరియు అడ్మినిస్ట్రేటివ్ | 12.65% = | 1019.00 | 12.83% = | రూ. 1033.00 |
| 3 | ఇ.డి.యల్.ఐ.యఫ్ (EDLIF) | 0.505% = | 41 .00 | 0.505%= | రూ. 41.00 |
| 4 | ఇ.యఫ్.ఐ. (ESI) | 4.75% = | 383.00 | 4.75 = | రూ. 383.00 |
| | పై మొత్తము కలిపి | | రూ.9498.00 | | రూ.9512.00 |
| 5 | ప్రాఫిట్ మార్జిన్ (7%) | | రూ.665.00 | | రూ. 666.00 |
| | **మొత్తము (TOTAL)** | | **రూ.10163.00** | | **రూ.10178.00** |

11. టెండరు నందు నెలసరి కనీస వేతనములను పరిగణలోనికి తీసుకొని టెండరు ఫారం నందు కోట్ చేయవలెను. టెండరు నోటీసు నందు తెలియపరచిన కనీస వేతనము కంటే తక్కువ కోట్ చేసిన టెండరు తిరస్కరించబడును.

12. టెండరు దారులతో సంప్రదింపులద్వారా టెండరు కమిటీ టెండరులను నిర్ణయిస్తుంది. టెండరు కమిటీదే తుది నిర్ణయము.

13. అర్హులైన టెండరుదారులు తమ పారితోషికమును సమానముగా కోట్ చేసినచో లాటరీ ద్వారా టెండరు కమిటీ నిర్ణయిస్తుంది.

వర్క్స్ మేనేజరు
జోనల్ వర్క్ షాపు:: నెల్లూరు